ప్రముఖ మాస పత్రిక
భారతి
చదవండి

ఉదయం ...

PUBLISHED SIMULTANEOUSLY FROM MADRAS & VIJAYAWADA

ఆంధ్రపత్రిక

FOUNDER: DESODHARAKA K.NAGESWARA RAO

విజయవాడ
ఆదివారం
22-9-73

THE ANDHRA PATRIKA
Regd. H. No. 506

సంపుటం 60
సంచిక : 169

పుటలు : 4
వెల : 16 పైసలు

304169

ఆంధ్రపత్రిక చందా వివరాలు

(ఆదివారం సంచికతో సహా)	విజయవాడ ద్వారా రూ. పై	పోస్టుద్వారా
సంవత్సరం చందా ...	58-00	66-00
అర్ధ సంవత్సరం చందా ...	29-00	33-00
3 నెలల చందా ...	14-50	16-50
నెల చందా ...	4-88	5-60

గమనిక :— పాత్రికేయులు ముందుగా చెల్లించినవారికి పై చందాలలోనే పత్రిక పంపబడును.

ఆంధ్ర సమస్యపై ఒప్పందానికి ఆఖరి నిముషంలో అవరోధం

ఆంధ్ర సమస్యపై కేంద్ర మంత్రివర్గ ఉపసంఘం చర్చ

న్యూఢిల్లీ, సెప్టెంబరు 21: కేంద్ర మంత్రివర్గ రాజకీయ వ్యవహారాల సంఘం నేడిక్కడ ఆంధ్ర పరిస్థితి గురించి చర్చించింది.

ఆంధ్ర, తెలంగాణా నాయకులతో తాము జరుపుతున్న చర్చలను దేశీయాంగ సహాయ మంత్రి శ్రీ కె. పి. పంత్ తమ సీనియర్ సహచరులకు వివరించారు.

న్యూఢిల్లీ, సెప్టెంబరు 21:

ఆంధ్రప్రదేశ్ సమస్య పరిష్కారానికి సంబంధించి ఆంధ్ర, తెలంగాణా ప్రాంతాలకు చెందిన సమైక్యవాదులు, వేర్పాటువాదుల మధ్య పరిష్కారం విషయంలో ఆఖరు నిమిషాన చిక్కు ఉత్పన్నమైంది.

రాష్ట్రప్రజలకు విజ్ఞప్తిపై సంతకం చేయడం విషయంలో ఈ చిక్కు వచ్చింది.

పది రోజులపాటు యిక్కడ జరిగిన సమాలోచనల్లో రూపొందించబడిన సమైక్య సూత్రాన్ని ఉభయ ప్రాంతాల ప్రజలు ఆమోదించాలని ఈ విజ్ఞప్తి ప్రస్తుత పాటలో వున్నది.

రాష్ట్ర సమస్యలకు విభజన అత్యుత్తమ పరిష్కారమని లాంచన ప్రాయంగా ఈ విజ్ఞప్తిలో పేర్కొంటూనే ప్రస్తుత పరిస్థితులక్కీ, ఈ సూత్రమే అత్యంత అనుకూలమైన పరిష్కారమార్గమని ఈ విజ్ఞప్తిలో వున్నప్పటికీ సమాలోచనల్లో పాల్గొన్న వారిలో పెక్కుమంది దానిపై సంతకం చేయడానికి యిష్టపడడం లేదు.

లాంచన పూర్వకంగా తాము యీ సూత్రాన్ని ఒప్పుకునే ముందు దానిని తమ తమ వర్గాల ముందుంచాలని ఈ నాయకులు కోరుతున్నారు.

సూత్రం ప్రస్తుత ముసాయిదాలో కొన్ని మార్పులు జరగాలని కూడా ఆంధ్రవేర్పాటు వాదులు కోరుతున్నారు.

తెలంగాణా వేర్పాటు వాదులలో కొంత మందికి మరింత మవుతికమైన ఆత్యంతరాలున్నాయి.

ఆంధ్ర వేర్పాటు వాదులను ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి నేటి సాయంత్రం కలుసుకుంటుందన్నారు. ఇతర వర్గాలను ఆమె రేపు కలుసుకుంటారని భావించబడు తున్నది.

కేంద్రమంత్రివర్గం నేడు సమాలోచనల ప్రగతి గురించి చర్చిస్తుంది.

నిన్న సాయంత్రం శ్రీ కె. సి. పంత్ నివాసంలోను, నేటి ఉదయం శ్రీ కె. రఘు రామయ్య నివాసంలోనూ జరిగిన సమావేశాల తీరునుబట్టి, పరిష్కారం కుదిరే ముందు అధిగమించవలసిన చిక్కుల పరిమాణాన్ని అంచనా వేయవచ్చు.

దేశీయాంగ సహాయమంత్రి ఆంధ్ర, తెలంగాణా ప్రాంతాలకు చెందిన పార్లమెంట్ సభ్యులను విడివిడిగా కలుసుకున్నారు. ఆ తర్వాత జరుగవలసిన సమిష్టి సమావేశం జరగలేదు.

పార్లమెంటరీ వ్యవహారాల మంత్రిఆంధ్ర, తెలంగాణా ప్రాంతాలకు చెందిన సమైక్య వాదులు, వేర్పాటు వాదులు అయిన పార్లమెంటు సభ్యులను ఒకరి తర్వాత ఒకరిని కలుసుకున్నారు. సంభాషణలు వాలుగు గంటలు జరిగాయి. ఆ తర్వాత జరుగవలసిన సమిష్టి సమావేశం జరుగలేదు.

అయితే కొందరు ప్రదర్శిస్తున్న పట్టుదల ఆఖరు నిముషంలో రాయితీలు సంపాదించేందుకు చూపుతున్న పళ్లబిగువుమాత్రమే నని పరిశీలకులు ఆశిస్తున్నారు.

కొత్తసూత్రం ఆమోదం:రాష్ట్ర ప్రజల సమిష్టి విజ్ఞప్తికి ఎం. పి. ల నిర్ణయం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

న్యూఢిల్లీ, సెప్టెంబరు 21: ఆంధ్ర, తెలంగాణా ప్రాంతాల ప్రజలకు కొన్ని నిర్దిష్ట ప్రభుత్వోద్యోగాల విషయంలో చట్టబద్ధమయిన రక్షణలు సమకూర్చడానికి రాజ్యాంగంలోని 371వ అధికరణాన్ని సవరించడం ద్వారా ఆంధ్ర సమస్యను పరిష్కరించడానికి రూపొందించబడిన సూత్రాన్ని ఆమోదించవలసినదిగా ఆంధ్రప్రదేశ్ ప్రజలకు విజ్ఞప్తి చేయాలని దేశీయాంగ సహాయ మంత్రి శ్రీ కె. పి. పంత్‌తో నిన్న సాయంత్రం 3 గంటలసేపు చర్చించిన అనంతరం ఆంధ్రప్రదేశ్‌కు చెందిన కాంగ్రెస్ పార్లమెంటు సభ్యులు దాదాపు ఏకగ్రీవంగా నిర్ణయించుకున్నారు.

శ్రీ పంత్‌తో సమావేశంలో శ్రీ ఎం. మల్లికార్జున్, శ్రీ ఎం. ఎం. హషీమ్ మాత్రమే అనుమతి వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ విభజన ఒక్కటే పరిష్కార మార్గమన్న దృఢ విశ్వాసాన్ని వారు పునరుద్ఘాటించారు.

కేంద్రప్రభుత్వం రూపొందిస్తున్న ఈ సూత్రపు తుది ముసాయిదాకు ఆమోదం తెలిపేందుకు పార్లమెంట్ సభ్యులు నేటి సాయంత్రం మళ్లీ సమావేశమవుతున్నారు. వారు నేటి సాయంత్రమే తమ సమిష్టి విజ్ఞప్తిని జారీ చేస్తారు. ఈ సూత్రం తనదని చెప్పుకోవడం కేంద్రానికి యిష్టం లేదయిన దానిని పార్లమెంట్ సభ్యుల సూత్రం అని పిలుస్తారు.

ఈ సూత్రానికి ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ కార్యాచరణ సమితి సర్వసభ్య సమావేశంలో ఆమోదం లభించిన అనంతరం తమ ఆమోదం పొందడం మంచిదని శ్రీ పి. నరసింహారెడ్డి వంటి వేర్పాటు కోరే సభ్యులు కొందరు విజ్ఞప్తి చేయగా, సూత్రానికి యిప్పటికిప్పుడు ఆమోదం తెలిపి శుక్రవారం సాయంత్రం సమిష్టి విజ్ఞప్తి చేయడానికి శ్రీ పంత్ వారిని ఒప్పించారు.

వేర్పాటు జరగాలని చెన్నారెడ్డి పట్టుదల

ఇది ఇలా ఉండగా, ఆంధ్రప్రదేశ్ విభజన జరగాలన్న తమ కోరిక విషయంలో తెలంగాణా ప్రత్యేకవాద నాయకుడు డాక్టర్ చెన్నారెడ్డి గట్టి పట్టుదలతో ఉన్నారు. 18 సంవత్సరాలపాటు సాగిన సమైక్య రాష్ట్ర అనుభవం ప్రత్యేక తెలంగాణా అవసరమున్న వాదాన్ని బుజువుచేసిందని, ఆయన భావిస్తున్నారు. సమైక్య ఆంధ్ర ప్రదేశ్‌ను కొనసాగిస్తే, అది తెలంగాణా ప్రాంతాన్ని ఆంధ్రలో కలిపివేయటం, అన్ని రకాల దోపిడికి గురి చెయ్యడం మాత్రమే కాగలదని ఆయన అన్నారు.

కొత్త సూత్రం క్రింద జరిగే వేర్పాట్లు ఉభయ ప్రాంతాల ప్రజల భావనమైక్యాన్ని పెంపొందిస్తాయని తాము భావించడం లేదని ఆయన పేర్కొన్నారు. అందువల్ల ఈ సూత్రం గురించి కేంద్ర నాయకులతో చర్చించడానికి కూడా ఆయన నిరాకరిస్తున్నారు. సూత్రంపై చర్చకు దిగడం అంటే ప్రత్యేక తెలంగాణా కావాలన్న తమ కోర్కెను వదులుకోవడమే అవుతుందని ఆయనభావిస్తున్నారు.

తెలంగాణా కాంగ్రెసు ఫోరంలో చీలిక

అయితే ప్రస్తుతం యిక్కడ ఉన్న తెలంగాణా కాంగ్రెసు పోరంకు చెందిన యితర నాయకులకు ఈ సూత్రాన్ని ఆమోదించడానికి అభ్యంతరాలేమీ లేవు. దీని ఫలితంగా పోరంలో చీలిక ఏర్పడవచ్చు.

ఇది ఇలా ఉండగా, వేర్పాటు జరగదని కేంద్రం నిష్కర్షగా చెబుతున్నది గనక, ఈ కొత్త పథకం ఆంధ్రులు కోరదగిన అత్యుత్తమ సూత్రమని ఆంధ్ర కాంగ్రెసు వేర్పాటువాదుల అగ్రనాయకులొకరు ఆంధ్ర పత్రిక ప్రతినిధితో చెప్పారు. ఆయన తమ పేరు వెల్లడి చేయడానికి యిష్టపడలేదు. సమైక్యరాష్ట్రం కొనసాగడానికి ఆవకాశాలుగా ఉన్న చికాకులను తొలగించడానికి కేంద్రం నిరాకరించినందున ఆంధ్ర ప్రాంతంలో వేర్పాటు కోర్కె ఉత్పన్నమయిందని ఆయన అన్నారు. ఇప్పుడు తెలంగాణా ప్రాంతీయ సంఘం రద్దుకు, తెలంగాణాకు విడిగా శాఖలు రాసే పద తీసి స్వస్తికి, హైదరాబాద్‌ను స్వేచ్ఛామండలం చేయడానికి కేంద్రం సిద్ధంగా ఉన్నది గనక ఆంధ్రులు రాష్ట్ర విభజన కోరడానికి తగిన హేతువు లేదని ఆయన పేర్కొన్నారు.

నిన్న జరిగిన పార్లమెంట్ సభ్యుల సమావేశానికి కేంద్ర మంత్రులు కె. రఘురామయ్య, డాక్టర్ కె. ఎల్. రావు, కె. వి. రమణారెడ్డి, జి. వెంకటస్వామి, రాజ్యసభ సభ్యుడు శ్రీ వి. బి. రాజు, శ్రీ కొమ్మారెడ్డి సూర్యనారాయణ, మాజీమంత్రులు వి. సత్యనారాయణ, పి. ఆంజనేయ ప్రసాదరావు, లోక్‌సభలో సీనియర్ కాంగ్రెసు సభ్యుడు శ్రీ పెండేకంటి వెంకటసుబ్బయ్య, ప్రభృతులు హాజరయినారు.

అనంతపురం జిల్లాలో భూగర్భ జలాన్వేషణ కార్యక్రమం

(ఆంధ్రపత్రిక ప్రత్యేక ప్రతినిధి)

హైదరాబాదు, సెప్టెంబరు 21 : భారత దేశంలోని గట్టి రాతి ప్రదేశాల్లో భూగర్భ జలాన్ని వెతికి తీసేందుకు అలవెట్టిన పరిశోధనను మొట్టమొదటిసారిగా జాతీయ భూగర్భ శాస్త్ర పరిశోధనా సంస్థ రాష్ట్ర భూగర్భ వ్యవహారాశాఖ సహకారంతో అనాదిగా దుర్భిక్ష కామపీడిత ప్రాంతమైన రాయలసీమలోని అనంతపురం జిల్లా తాడిపత్రి తాలూకాలో ఉన్న యాడ్కి గ్రామం సమీపంలో నిన్న ప్రారంభించింది.

"సెడిమెంటరీ" రాతిప్రదేశంగా వర్గీకరించబడినఈగట్టి రాతిప్రాంతంలో ఈ పరిశోధన జరపడం దేశంలో భూగర్భ శాస్త్ర పరిశోధనా చరిత్రలోనే ఒక విప్లవాత్మకమైన చర్యగా శాస్త్రజ్ఞులు భావిస్తున్నారు. మూడు లక్షల రూపాయిల ఖర్చుతో 50 చదరపు కిలోమీటర్ల ప్రాంతంలో కొనసాగనున్న ఈ పరిశోధన విజయవంతంగా ముగిసిన పిమ్మట దేశం అంతటిలోనూ కరువు కాటకాలకూ, మెక్కజడిన తలనికీ మారుపేరుగా చెప్పుకొనబడే రాయలసీమ ఉచిత కాలంలోనే సస్యశ్యామల మైన ప్రాంతంగా మారు పేరు తెచ్చుకుంటుందని ఆశించబడుతున్నది. ఈ దృష్ట్యా ఈ పరిశోధనకు శాస్త్రజ్ఞులు చాలా ప్రత్యేకతను ఇస్తున్నారు. రాష్ట్ర భూగర్భ జలవ్యవహారాల శాఖ ఈ ఖర్చు భరిస్తుంది. రాజధానిలో ఉన్న జాతీయ భూగర్భశాస్త్ర పరిశోధనా సంస్థలో పనిచేస్తున్న ప్రముఖ శాస్త్రవేత్త డాక్టర్ సూరి బాలకృష్ణ ఆధ్వర్యంలో ఈ పరిశోధన

(మిగతా 8 వ కాలంలో)

ఎన్. జి. ఓ. ల అడ్వాన్సు వసూళ్లు 25 వాయిదాలకు హెచ్చింపు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబరు 21: ప్రభుత్వ నాన్ గెజిటెడ్ ఉద్యోగులు సమ్మె చేసిన అనంతరం ఆర్థిక నిబంధనావళిని సవరించి, వారికి రెండున్నర వాసాల జీతం అడ్వాన్స్‌గా యిచ్చిన దానిని ఇదివరకు చెప్పినట్లు పదిహేను నెలల్లో గాక, ఇరవై అయిదు నెలల్లో ఈ అక్టోబరు 1వ తేదీనుంచి ప్రభుత్వం పట్టుకొంటుందని గవర్నర్ సలహాదారు శ్రీ హెచ్. సి. సరీన్ నేడు పత్రికా విలేకరులతో చెప్పారు.

ఆంధ్ర ప్రాంతంలో గత డిశంబరు నుంచి మార్చి వరకు చాలామంది నాన్ గెజిటెడ్ ఉద్యోగులు యితర ఉద్యోగులు సమ్మెలో ఉన్నారని, సమ్మె ముగిశాక ఆర్థిక నిబంధనావళిని సవరించి, సెప్టెంబరు జీతం నుంచి అనగా అక్టోబర్ 1వ తేదీన ముట్టజెప్పే జీతం నుంచి అడ్వాన్స్‌గా యిచ్చిన రెండున్నర నెలల జీతం ప్రభుత్వం రాబట్టుకొనడం జరుగుతుందని శ్రీ సరీన్ చెప్పారు. వాయిదాలు పెంచాలని చాలా విజ్ఞప్తులు తమకు అందాయనీ, ప్రభుత్వం జాగ్రత్తగా పరిశీలించి ఉద్యోగులకు కొంత సౌకర్యం ఉండడానికి 15 వాయిదాల బదులు 25 వాయిదాలలో ముందు యిచ్చినదబ్బును పట్టుకొనడానికి నిర్ణయించిందని, ఆయన చెప్పారు.

నదిలో లారీ బోల్తా: 8 మంది గల్లంతు

నిన్న ఉదయం తొమ్మిది గంటలకు కడప జిల్లాలోని కుందునదిని మైదుకూరునుంచి ప్రొద్దుటూరు వెళ్లే ఒక లారీ చాలా సరుకులో దాటుతూండగా, అది తలక్రిందులై 11 మంది నదిలో పడిపోయారు. గ్రామస్థులు డ్రయివర్‌ను, మరి యిద్దరిని రక్షించారు. మిగతా ఎనమండుగురు నదిలో కొట్టుకుపోయారు.

శ్రీ సరీన్ యీవిషయాన్ని తెలియజేస్తూ వరా లాలంలో ఏర్కు, వాగులు దాటే ప్రయాణీకులు నదిలో రెండు, మూడు అంగుళాల నీరు వేగంగా ప్రవహిస్తున్నా దాటడానికి సాహసించరాదనీ, అట్లా సాహసిస్తే ప్రమాదానికి గురి అవుతారనీ చెప్పారు. ఈ లారీ డ్రయివరు అంతకుముందు కొన్నివాహనాలు నది దాటుతూండటం చూసి, లారీని నదిలోనికి తీసుకువెళ్లగా మధ్యలో లారీ తలక్రిందులయింది. నది ఒడ్డుకు వచ్చేటప్పుడు డ్రయివరు, అయిదుగురు ప్రయాణికులు గాక నదిని దాటడానికి వచ్చినవు మరో అయిదుగురు ప్రయాణికులు కూడా అందులో ఎక్కారు.

కలెక్టర్లపై ఫిర్యాదులు

పశ్చిమగోదావరిజిల్లా కలెక్టర్ శ్రీ గోవింద రాజన్‌పై వచ్చినఆరోపణలగూర్చి జరుగుతున్న దర్యాప్తుపై తాము చెప్పడానికి వివరాలు ఏమీ లేవని శ్రీ సరీన్ తెలిపారు.

వరంగల్‌జిల్లా కలెక్టర్ శ్రీ మాధవరావుపై కొందరు చేసిన ఆరోపణల గూర్చి పరిశీలిస్తామని చెప్పాము , ఎవరు ఆరోపణలుయిచ్చినా ప్రభుత్వం పరిశీలిస్తామని చెప్పక తప్పదని [illegible] కొందరు కలెక్టర్లపై ఫిర్యాదులు వచ్చినట్లుగానే వరంగల్‌కలెక్టరుపై కూడా వచ్చాయన్నారు.

కడప కాల్పులపై న్యాయ విచారణ నివేదిక

కడపలో మార్చి 19న ఎన్. జి. ఓ. ల సభతో జరిగిన కాల్పుల గూర్చి న్యాయమూర్తి శ్రీ కొండా వీరాధవరెడ్డి సమర్పించిన నివేదిక ప్రభుత్వ పరిశీలనలో ఉన్నదని, అది త్వరలోనే ఆలోచింపబడుతోందని శ్రీ సరీన్ తెలియజేశారు. ప్రభుత్వ ఆలోచన ఎంతవరకు వచ్చిందన్న ప్రశ్నకు సమాధానంగా నివేదికపై నిర్ణయాన్ని, నివేదికను ప్రజలకు అందజేస్తామనీ ఆగస్టు 24న తాము చెప్పి ఉన్నామనీ, ఆ మాటకు తాము కట్టుబడి ఉన్నామనీ, ఆలోచన చురుకుగానే సాగుతోందనీ శ్రీ సరీన్ అన్నారు.

ఈ సంవత్సరం హైదరాబాద్‌లో విజ్ఞాన శాస్త్ర ప్రదర్శనాలయాన్ని ఏర్పాటుచేయడానికి ప్రభుత్వం నిర్ణయించిందని కూడా శ్రీ సరీన్ చెప్పారు. మూడు, నాలుగేళ్లలో అణుశక్తి, ఇతర శాస్త్ర పరిశోధనలు అన్నిటికీ సంబంధించిన విశేషాన్ని పరిశోధనలతో సహా ఇచ్చట ఉంచడతాయని, చక్రరాజ్య సంస్థ నుంచి కూడా వివరాలను అడిగిన్నామనీ ఆయన అన్నారు. ఈ సంస్థ ఏర్పాటుకు ఒక సంఘాన్ని ఏర్పాటుచేస్తామనీ, ప్రదర్శనా నయనిర్వహణకు వివరాలు సేకరించి దానిని యుక్తమయిన రీతిలో నడపగలరని ఆయన చెప్పారు.



వేర్పాటు మినహా మరే పరిష్కారానికైనా ప్రతిఘటన

—జై ఆంధ్ర ఫ్రంట్, తెలంగాణా ప్రజాసమితి తీవ్ర హెచ్చరిక

హైదరాబాద్, సెప్టెంబరు 21 :ఆంధ్ర సమస్య పరిష్కారానికి ఢిల్లీలో ఇంకా చర్చలు కొనసాగుతుండగానే, ఆంధ్ర, తెలంగాణ ప్రాంతాలలోని కాంగ్రెసేతర వేర్పాటు వాద పక్షాలైన జై ఆంధ్రఫ్రంట్, తెలంగాణ ప్రజాసమితి వేర్పాటు మినహా మరే పరిష్కార మార్గాన్ని ఆమోదించజాలమని నేడు పునరుద్ఘాటించాయి.

జై ఆంధ్రఫ్రంట్ సాధారణ మండలి, తెలంగాణా ప్రజాసమితి కార్యవర్గాలు నేడు విడివిడిగా జరిపిన సమాలోచనలకి ఈ మేరకు తీర్మానాలను ఆమోదించాయి. రాష్ట్రపతి నిలయం ఎదుట ధర్నా జరుపటానికి ముందు నేడు యీ సమావేశాలు జరిగాయి.

జై ఆంధ్రఫ్రంట్ సాధారణ మండలి శ్రీ తెన్నేటి విశ్వనాథం అధ్యక్షతన జరిగింది. ఢిల్లీ చర్చలను తిరస్కరిస్తున్నామనీ, వేర్పాటు మినహా మరే ఇతర ప్రతిపాదనను తిరస్కరించగలమనీ, ఇటువంటి ప్రతిపాదనకు, నిరసనగా నిరసన దినాన్ని పాటించగలమనీ పేర్కొంటూ ఒక తీర్మానాన్ని ఈ సమావేశం ఆమోదించింది.

ఢిల్లీ చర్చలు రాష్ట్ర విభజనలో సంబంధం లేకుండా వున్నాయనీ, యీ చర్చలలో పాల్గొంటున్న వేర్పాటువాద నాయకులు వేర్పాటును తప్ప మరే ఇతర ప్రతిపాదనను ఆమోదించినా వారిపట్ల ప్రజలకు గల విశ్వాసానికి ద్రోహంచేసినట్లే అవుతుందని తీర్మానంలో స్పష్టంచేశారు. లక్ష్యసాధనకై తగుచర్యలు తీసుకొనటానికి సౌకర్య సంధానికి యీ సమావేశం అధికారం యిచ్చింది.

తెలంగాణా ప్రజాసమితి కార్యవర్గం ఒక తీర్మానాన్ని ఆమోదిస్తూ తెలంగాణా ప్రజలపై రుద్దే ఏ ప్రతిపాదననైనా ప్రతిఘటిస్తూ తుదివరకు పోరాడగలమని హెచ్చరించింది. తెలంగాణా మనుగడకే ఇప్పుడు ముప్పు వచ్చిందని తీవ్రపోరాటానికి సిద్ధంగా ఉండాలని తెలంగాణా ప్రజలకు సమావేశం విజ్ఞప్తి చేసింది.

రాష్ట్రంలో ప్రాజెక్టుల నిర్మాణానికి ప్రభుత్వ రంగంలో ప్రత్యేక సంస్థ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబరు 21: "ప్రాజెక్టుల నిర్మాణానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, ప్రభుత్వరంగంలో ఒక కార్పొరేషన్‌ను ఏర్పాటుచేసింది. దానికి పి. డబ్ల్యు. డి. కార్యదర్శి అధ్యక్షులు. ఈ సంవత్సరం జులై 5 నుంచి ఆ ఏర్పాటునేయబడింది. దాని పూర్తి పేరు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ నిర్మాణాల-సంస్థ అని గవర్నర్ సంపాదారు శ్రీ హెచ్. సి. సరీన్ భవన చెప్పారు.

శ్రీ సరీన్ ఇంకా ఇలా అన్నారు : "ఈ కొత్త సంస్థ అప్పుడే 760 లక్షల 85 వేల రూపాయలు ఖర్చు చేసి పెద్ద కాంట్రాక్టును పొందింది. పోచంపాడు కాల్వ సిమెంట్ పూతకు ప్రపంచ బ్యాంకు ఈ కార్పొరేషనుకు ఈ పని అప్పగించింది. మూడుసార్లు టెండర్లు పిలవగా అయిదు దరఖాస్తులు రాగా ఈ కార్పొరేషన్‌దే తక్కువ కొటేషన్ అయింది.

"నిర్మాణం త్వరగా చెయ్యడానికి అనుభవం ఉన్నవారి సహకారం పొందడానికి కలకత్తాలోని హిందూస్థాన్ స్టీల్ వర్క్స్ నిర్మాణ సంస్థవారితో (భారతప్రభుత్వ సంస్థ) ఈ సంస్థ అప్పందం చేసుకున్నది. ఇందులో నూటికి పది వంతులు వారికి భాగం ఉంటుంది. వారు చాలా నిర్మాణాలు చేస్తున్నారు. పోచంపాడు ప్రాజెక్టు కింద నిజామాబాదు, కరీంనగర్ జిల్లాలో 5 లక్షల 70 వేల ఎకరాలు సాగవుతాయి. రెండు వర్ల లక్షల ఎకరాల వరకు సాగుకు తోడ్పడే విధంగా ప్రపంచ బ్యాంకు ఈ ప్రాజెక్టుకు సహాయం చెస్తోంది. అంతకు సరిపడ డామ్, కాల్వల నిర్మాణం 1976 జూన్‌కు పూర్తి కావాలి.

"ప్రపంచ బ్యాంకుతో ఒప్పందం ప్రకారం పోచంపాడు పెద్ద కాల్వ 71వ మైలు దాకా కాల్వ పనితోబాటు, సిమెంట్ పోయడం కూడా జరుగుతుంది. రాత్రి పంటకు దెబ్బ తగులకుండా ఈ పని చేస్తారు. ఇంతవరకు కంట్రాక్టర్లు ఈ పనిచేయడానికి చాలా హెచ్చు డబ్బు అడిగినందువల్ల వారికి పనులు అప్పగించలేదు.

ఆంధ్ర ప్రజాపరిషత్ నాయకుల హెచ్చరిక

గుంటూరు, సెప్టెంబరు 21 : విభజన మినహా ఆంధ్ర సమస్యకు ఎలాంటి పరిష్కారమైనా,ఆంధ్ర– తెలంగాణా ప్రజలకుఆమోదకరం కాదని ఆంధ్రప్రజా పరిషత్ నాయకులు స్పష్టం చేశారు.

పార్లమెంటు సభ్యుడు, ఆంధ్రప్రజా పరిషత్ అధ్యక్షుడు శ్రీ జాగర్లమూడి చంద్రమౌళి, పరిషత్ కోశాధికారి శ్రీ వై. శివాజి ఒక సంయుక్త ప్రకటనచేస్తూ, గత 10 రోజులుగా న్యూఢిల్లీలో జరుగుతున్న చర్చల పట్ల అప్రమత్తంగా వుండవలసిందిగా ఉభయ ప్రాంతాల ప్రజలను కోరారు.

విభజన లేకుండా మరో విధంగా ఆంధ్ర కాంగ్రెస్ వేర్పాటు నాయకులు కేంద్రంతో బప్పందం చేసుకుంటే, అది ఆంధ్రప్రాంత ప్రజలకు ఆత్మహత్య సదృశం కాగలదని వారు హెచ్చరించారు.

ఈ చివరి దశలోనైనా కేంద్రం పరిస్థితి తీవ్రతను గుర్తించి, రాష్ట్ర విభజనకు వెంటనే చర్యలు తీసుకోగలదన్న ఆశాభావాన్ని వారు వ్యక్తం చేశారు.

బాబునాయుడు హెబియస్ కార్పస్ పిటిషన్ మద్రాస్ హైకోర్టు కొట్టివేత

మద్రాసు, సెప్టెంబరు 21 : మద్రాసు హైకోర్టులోనేడు న్యాయమూర్తులు శ్రీఎస్. కృష్ణస్వామిరెడ్డి, శ్రీ బి.ఎస్.సామసుందరంలు శ్రీ ఎం. బాలునాయుడు తరపున దాఖలు అయిన హెబియస్ కార్పస్ పిటిషన్ కొట్టివేశారు.

శ్రీ నాయుడు బకాయిత్వకేసు సందర్భంలో నిర్బంధంలో ఉంచబడినందున ఇట్టి పిటిషన్ అనుమతించటానికి వీలులేదని పబ్లిక్ ప్రాసిక్యూటర్ చేసిన వాదంతో న్యాయమూర్తులు ఏకీభవించారు.

శ్రీ నాయుడు ఎట్టి అధికారం లేకుండా పోలీస్ నిర్బంధంలో ఉంచబడ్డాడనీ, కనుక ఆయనను కోర్టు ముందర హాజరు పెట్టించవలసిందని కోరుతూ ఈపిటిషన్ మొన్నదాఖలు చేయబడింది.

సినీ నటి లీలారాణి ఇంట కత్తిపోట్లవల్ల నరసింహారావు అనేవాని మరణం సందర్భంలో శ్రీ నాయుడు అరెస్టు చేయబడినట్లు నగర పోలీస్ కమిషనర్ నిన్న ప్రకటించి ఉన్నారు.

శ్రీ నాయుడు ఇప్పుడు జుడిషియల్ కస్టడీలో ఉన్నట్టు తెలుపబడింది.

నగర పోలీస్ కమిషనర్ నేడు/బాబునాయుడు 15 రోజులపాటు కస్టడీలో ఉంచవలసిందిగా ఉత్తర్వు చేశారు.

శ్రీ నాయుడు వయస్సు 48, స్వగ్రామం అనకాపల్లిదగ్గర మారుటూరు అనీ, ఇంటి పేరు మంచేవారు అనీ, ఆయన మొదటిభార్య కుమారుడు త్రినాథరావు (20) ఆ ప్రాంతంలోనే ఉంటున్నారనీ, ఆడ పిల్లలులేరనీ 'ఆంధ్రపత్రిక''కు అందిన సమాచారం తెలుపుతోంది.

లీలారాణి తన పెంపుడు కూతురేగాని, స్వంత కూతురు కాదని, ఆయనే పోలీస్ వారికి తెలిపి ఉన్న సంగతి తెలిసిందే.

లీలారాణి శ్రీ నాయుడు రెండవ భార్య శ్రీమతి సత్యవతి అన్న అయిన శ్రీ రేపల్లె వెంకయ్యకుమార్తె అని కూడా తెలుస్తోంది. ఆమెను నాయుడు, సత్యవతి పెంచుకొని పెద్ద దాన్ని చేశారు.

మెడికల్ ఎంట్రన్స్ పరీక్షకు
క్లాసులు 24-9-73 నుండి ప్రారంభము
* ఇంటర్మీడియెట్ పరీక్షాఫలితములు ప్రకటించిన వెంటనే మరియొక సెక్షను ప్రారంభమగును.
* పదవ తరగతి, మెట్రిక్ పరీక్షలలో కృతార్థులయిన బాలురు, బాలికలు ప్రయివేటుగా సైన్సు గ్రూపులతో సహా పరీక్షకు వెళ్లుటకు జూనియర్ ఇంటర్మీడియెట్ ఏర్పాటుచేసిన ఏకైక సంస్థ!
హాస్టలు వసతి! లేబరేటరీ!!
శ్రీవాణీ నికేతన్
సూర్యారావుపేట, విజయవాడ-2, ఫోన్: 77873, 76229

తప్పక చూడండి!
తెలుగు చలనచిత్రలోకం గర్వించతగిన భారీ చిత్రం!
దేవుడు చేసిన మనుషులు
గోపీ! ఈ డబ్బు నీది! నీ ఇష్టం వచ్చినట్లు చేసుకోవచ్చు! కాని ఒక్కటి మాత్రం గుర్తుంచుకో! ఈ కొగి తాలకన్నా జీవితాలు ఎంతో విలువైనవి!
ఆంధ్ర:తారకరామ

ఢిల్లీకి ప్రధాని పునరాగమనం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 21: ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధి తమిళనాడులో రెండు రోజులపాటు పర్యటించి నిన్న రాత్రి ఇక్కడకు తిరిగి వచ్చారు

—:o:—

హైదరాబాద్, సెప్టెంబర్ 21: రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి పుదుచ్చేరినుంచి నేటి సాయంత్రం హైదరాబాద్ తిరిగివచ్చారు.

(4 వ కాలం తరువాయి)

జరుగుతున్నది.

ఈ జలాన్వేషణ కార్యక్రమానికి నిన్న సాయంత్రం జాతీయ భూగర్భ పరిశోధనా సంస్థ డైరెక్టర్, భారత సర్వేయర్ జనరల్ డాక్టర్ హరిజారాయన్ నిన్న సాయంత్రం యాడ్కి గ్రామ సమీపంలో జరిగిన ఒకసభలో ప్రారంభోత్సవం చేశారు.

ఈ సభకు అధ్యక్షత వహించిన డాక్టర్ బాలకృష్ణ పరిశోధన కార్యక్రమం పన్నెండు నెలల కాలంలో పూర్తి అవుతుందని ఆశించనా చేసినప్పటికీ ఎనిమిది నెలల కాలంలో ముగించాలని ఆలోచిస్తున్నట్లు ప్రకటించారు.

రాష్ట్ర భూగర్భ జల వ్యవహారాల శాఖ డైరెక్టర్ శ్రీ ఎన్. కామేశ్వరన్ (ప్రపంచ బ్యాంకు నుండి 1974 జూన్ వరకు అనేక ఇతర ప్రాంతాలతోబాటు ఆంధ్ర ప్రదేశ్‌కు కూడా భూగర్భ జలసంపద వినియోగం కోసం సహాయం అందుతుందనీ, అప్పటికి ఈ పరిశోధన పూర్తి అవుతుందని ఆశిస్తున్నామని అన్నారు.

డాక్టర్ హరిజరాయన్ కార్యక్రమానికి ప్రారంభోత్సవం చేస్తూ, భూమి ఉపరితలంలోను, భూగర్భంలోను ఉన్న మొత్తం నీటిని అంచనావేస్తే భారతదేశానికి నీటికొరత ఉండడానికి అవకాశం లేదన్నారు. భూగర్భంలో ఎన్ని ఎంత నీరు ఉన్నదో, అందులో ఎంత అవిరిగా మారిపోతున్నదో తెలుసుకోవలసి, ఆ జలాన్ని సక్రమంగా వినియోగించుకోవడానికి తమ సంస్థ ప్రత్యేకమైన పరిశోధన కొనసాగిస్తున్నదని ఆయన తెలిపారు.

డాక్టర్ బాలకృష్ణ తమ అధ్యక్షోపన్యాసంలో జలసంపదను గురించి పరిశోధన జరిపి శాస్త్రపత్రాలు సమర్పించే సిఫార్సులను ప్రభుత్వం అమలు జరిపితేనే విజ్ఞానశాస్త్రం యొక్క ప్రాముఖ్యతను ప్రజలు గుర్తించడం, విజ్ఞాన శాస్త్ర పరిశోధన పరిణామం వారు అనుభవించడం సాధ్యమవుతుందని చెప్పారు.

జిల్లా రెవిన్యూ డివిజనల్ అధికారి శ్రీ సుబ్బరామయ్య ప్రసంగిస్తూ, ఈ జలాన్వేషణ ప్రారంభించిన శాస్త్రజ్ఞులకు కృతజ్ఞతలు తెలిపారు.

గంటల పంచాంగం

శ్రీప్రమాదినామ సం. భాద్రపద బ. ఏకాదశి:
1973వ సం. సెప్టెంబర్ 22 శనివారం:
తి: బ. ఏకాదశి: రా. 2.16, పున్యమి: రా. 11.41, వర్జ్యం: ఉ. 8.36 మొదలు 10.06 వరకు.

1973వ సం. సెప్టెంబర్ 23 ఆదివారం
తి: బ. ద్వాదశి: రా. 12.13, అశ్రేష: రా. 10.22, వర్జ్యం: ప. 11.47 మొదలు 1.18 వరకు.

శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు
(1938 - 1972)

ఆంధ్రపత్రిక

ప్రజాసేవయని యెంచరించిన
[illegible] యత్నియము తన మనంబుతోకను దా
[illegible] పని సేయుకునికి
[illegible]కును పరమ ధర్మసిద్ధములు కెల్లన్
(మహాభారతము)

శ్రీ ప్రమాదినామ సం. భాద్రపద బ. ఏకాదశి
శనివారం

భుట్టో అమెరికా యాత్ర

—o:o—

పాకిస్తాన్ ప్రధానమంత్రి శ్రీ జుల్ఫికర్ అలీ భుట్టో అమెరికా యాత్ర విఫలమైంది; ఆశాభంగంతో ఆయన స్వదేశానికి తిరుగుముఖం పట్టారు. ఈ యాత్ర విఫలమైనందుకు భుట్టోవలె ఆలోచించే ఏ కొందరో విచారపడవచ్చుగాని భారత ఉపఖండంలో శాంతిని, భారత అమెరికాల మధ్య స్నేహాభివృద్ధిని కాంక్షించేవారందరూ తప్పకుండా హర్షిస్తారనడంలో సందేహం లేదు.

శ్రీ భుట్టో అమెరికా నుండి మునుపటివలె పెద్దఎత్తునఆయుధ సహాయం పొందాలన్న పట్టుదలతో వెళ్ళారు. అక్కడ రెండురోజుల చర్చలలోనూ ఎంతగా ప్రాధేయపడినా, ఆర్థిక సహాయం తప్ప ఆయుధ సహాయం లేదని అమెరికా నిష్కర్షగా మర్యాదగా చెప్పినందుకు భుట్టో ఒత్తిడికి ఏకాంతం లొంగినా, ఇప్పుడిప్పుడే బాగుపడుతున్న భారత అమెరికా సంబంధాలు మళ్ళీ మొదటికి వచ్చేవే; భారత ఉపఖండం పరిస్థితికూడా తిరిగి ఉద్రేకాలకు లోనయ్యేదే. ఇది గ్రహించే అమెరికా ఈసారి తెలివిగా వ్యవహరించింది. ఇందుకు అమెరికా ప్రభుత్వాన్ని, ముఖ్యంగా నిక్సన్‌ను అభినందించక తప్పదు.

ఏదో ఒక రకమైన ఒప్పందాల ద్వారా భారత ఉపఖండం సమస్యలు పరిష్కార మార్గంలో పడి పరిస్థితి క్రమంగా కుదుటపడుతున్న ఈసమయంలో ఆయుధాలకోసం పాకిస్తాన్ ఎందుకు ఆరాటపడుతున్నదో తెలియదు పాకిస్తాన్ ప్రధాని ఈ విషయమై వాషింగ్టన్ ప్రెస్‌క్లబ్‌లో చెప్పినమాటలు పరస్పర విరుద్ధంగా కన్పిస్తున్నాయి. భారత ఉపఖండాన్ని మళ్ళీ రక్తపాతంలో ముంచాలన్న ఉద్దేశ్యం తమకు లేదన్నారు భారతదేశంతో శాంతి కుదుర్చుకోడానికి తీవ్ర ప్రయత్నం చేస్తున్నామని, భారత ప్రధాని శ్రీమతి గాంధీ కూడా తమవలె పాకిస్తాన్‌తో శాంతికి కృషి చేస్తున్నారని ఆయన అన్నారు. బంగ్లాదేశ్‌తో ఉత్తమోత్తమమైన సంబంధాలు నెలకొల్పుకోవడమే తమ అభిమతమన్నారు. మరి అయితే భారత ఉపఖండంలో ఇంకెవరినిచూచి పాకిస్తాన్ భయపడవలసివున్నదో ఆయుధాన్వేషణకు ఎందుకు బయలుదేరవలసి వచ్చిందో అర్థంకాదు.

ఒక వంక భారత శాంతి కృషిని ప్రకంసిస్తూనే మరోవంక భారత దేశం ఇదివరలో తమపై మూడు సార్లు దుర్మాకమణ జరిపిందని, భారత్ ఆధిపత్యాన్ని తాము సహించబోమని భుట్టో అన్నారు. ఇది పొంతనలేని మాట—అయినా ఇదివరలో ఎవరు ఎవరిపై దుర్మాకమణ జరిపారో, అందుకు ఎవరి ఆయుధాలు ఉపయోగపడ్డాయో ప్రపంచానికి తెలుసు. పోనీ భారత్ దుర్మాకమణ గురించి నిజంగా భయపడుతున్నట్లయితే, లోగడ భారత్ అనేకసార్లు ప్రతిపాదించి ఉన్న నిర్మాకమణ సంధిని ఎందుకు తిరస్కరించినట్టు? పరాయి దేశాలనుండి ఆయుధ సహాయాన్ని పొందడానికి భారత్ ఒక సాకుమాత్రమేనని ఇప్పుడుఅందరికీ, బహుశః అమెరికాకు కూడా తెలిసిపోయింది.

ఉపఖండంలో తుల్య బల విధానం గురించికూడా శ్రీ భుట్టో ఈసందర్భంలో ప్రస్తావించారు. ఇదివరలో అమెరికా కూడా ఉపఖండంలో ఈ విధానాన్ని కొంతమటుకు పాటించిన మాట కూడా నిజం. అయితే, ఇంతకు పూర్వం అమెరికా, ఇప్పటికే చైనా ఇచ్చిన ఆయుధాలతో పాకిస్తాన్ ఏమాత్రం బలపడింది-పైపెచ్చు, ఆఆయుధాలవల్ల బలం పెరిగిందని భ్రమించి రెండుమార్లు దుర్మాకమణకు దిగి దెబ్బతినడం, మూడోమారు దేశం రెండు ముక్కలైపోవడం కూడా జరిగింది.

ఇప్పటికైనా, ఒక్క ఆయుధ బలంతోనే, అదైనా పరాయి ఆయుధాలతో— దేశం బలపడినట్లు కాదని గ్రహించి దేశ సౌభాగ్యాభివృద్ధిలో భారత్‌తో పోటీ పడటం మంచిది. అలా కాకపోతే పాకిస్తాన్ పాలకులు మొదటినుంచీ చేసిన తప్పునే భుట్టో కొనసాగించడం, ఆ ఫలితాలనే అనుభవించడం జరుగుతుంది.

యుద్ధ ఖైదీల విచారణ విరమిస్తేనే బంగ్లాదేశ్ గుర్తింపు: భుట్టో ప్రకటన

ఐక్యరాజ్యసమితి, సెప్టెంబరు 21: యుద్ధ నేరాలు చేశారన్న ఆరోపణపై విచారణ జరుపదలచిన 195 మంది పాకిస్తానీ యుద్ధ ఖైదీలను బంగ్లాదేశ్ ఆపి ఉంచినంత కాలం తమ ప్రభుత్వం బంగ్లాదేశ్‌ను గుర్తించదని పాకిస్తాన్ ప్రధానమంత్రి శ్రీ జుల్ఫికర్ అలీ భుట్టో నేడు ఐక్యరాజ్యసమితికి తెలియజేశారు.

అప్పటివరకు సమితిలో బంగ్లాదేశ్‌కు ప్రవేశం ప్రసక్తి లేదని కూడా శ్రీ భుట్టో తమ ప్రసంగం కోసం ఏర్పాటు చేయబడిన సమితి సర్వప్రతినిధి సభ ప్రత్యేక సమావేశంలో మాట్లాడుతూ అన్నారు. ఈ వ్యాఖ్య చేస్తూ ఆయన సమితిలో బంగ్లాదేశ్ ప్రవేశానికి వీటోద్వారా అవరోధం కల్పిస్తున్న చైనా తరపున కూడా మాట్లాడుతున్నారన్న భావం కలిగించారు.

పాకిస్తానీ యుద్ధఖైదీల విషయంలో సమితి తీర్మానాలు పూర్తిగా అమలు జరిగిన తరువాతనే బంగ్లాదేశ్‌ను గుర్తింపు, ప్రవేశం లభించగలవని శ్రీ భుట్టో అన్నారు.

రాజకీయ ప్రయోజనాలు పొందేందుకు, బంగ్లాదేశ్‌ను గుర్తించవలసిందిగా పాకిస్తాన్‌ను బలవంత పెట్టేందుకు యుద్ధఖైదీల సమస్యను వినియోగించుకోవడం జరిగిందని ఆయన ఆరోపించారు.

పాకిస్తాన్ వ్యవస్థాపకులు ప్రపంచించిన రెండు జాతుల సిద్ధాంతాన్ని శ్రీ భుట్టో సమర్థిస్తూ, దానిని జమ్మూ—కాశ్మీర్ సమస్యతో ముడిపెట్టడానికి ప్రయత్నించారు. జమ్మూ—కాశ్మీర్ విషయంలో సమితి వాగ్దానాలు అమలు జరిగే ఎరకు ఉపఖండంలో సుస్థిరమైన శాంతి నెలకొదదని ఆయన అభిప్రాయపడ్డారు.

బంగ్లాదేశ్‌ను ఇదివరకే గుర్తించిన అనేక దేశాల ప్రతినిధులకు శ్రీ భుట్టో ప్రసంగం దోరణి ఆశ్చర్యంకలిగించింది. సిమ్లాఒప్పందాన్ని ఒప్పందాలు రెండిటి పాకిస్తాన్ ప్రధాని లోసిపుచ్చుతున్నారన్న భావం వారికి కలిగింది.

భారత, పాకిస్తాన్ దేశాలు తమ మధ్యకల సమస్యలన్నిటిని ద్విపక్ష చర్చలద్వారా పరిష్కరించుకోవాలని సిమ్లాఒప్పందం సూచిస్తున్నది. 195 మంది యుద్ధఖైదీల భవితవ్యం విషయంలో ఒక పరిష్కారానికి రావడానికి భారత్, బంగ్లాదేశ్, పాకిస్తాన్‌దేశాల త్రైపాక్షిక సమావేశం జరగాలని కొత్తగా న్యూఢిల్లీ కుదుర్చుకొన్న ఒప్పందం పేర్కొన్నది.

శ్రీ స్వరన్‌సింగ్ త్వరలో సమితి సర్వప్రతినిధి సభ సమావేశంలో ప్రసంగించినప్పుడు శ్రీ భుట్టోకు సమాధానం చెబుతారు.

మార్క్సిస్టు, సోషలిస్టు పార్టీల మధ్య పొత్తు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 21: అధికారంలోగల పార్టీకి ప్రత్యామ్నాయంగా వుండగల ఒక ప్రగతిశీలవ్యవస్థను రూపొందించటానికి వీలుగా కొన్ని సమస్యలపై పొత్తుకుదుర్చుకుని సమిష్టిగా ప్రజాపోరాటాలను నిర్వహించాలని సోషలిస్టు పార్టీ, మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ నిశ్చయించాయి.

ఇరు పార్టీల ప్రతినిధులు మూడురోజుల పాటు చర్చలు జరిపిన తరువాత నేడు జారీ చేసిన ప్రకటనలో యీ నిర్ణయాన్ని తెలియజేశారు.

ఈ రెండు పార్టీలు కలిసి త్వరలో అధిక ధరలు, ఆహారంకొరత, నిరుద్యోగం, అవినీతికి నిరసనగా నిరసన కార్యక్రమాలు జరుపుతారు. ఇతర ప్రగతి శీలక పక్షాలతోను ప్రజాసంస్థలతోనూ చర్చలు జరిపిన తరువాత దేశవ్యాప్తంగా బంద్ పరాన్లకు పిలుపునిస్తారు.

విలేకరులు వేసిన ప్రశ్నలకు సోషలిస్టు పార్టీ ప్రతినిధి జార్జి ఫెర్నాండెజు, మార్క్సిస్టు పార్టీ ప్రతినిధి శ్రీ పి. రామమూర్తి సమాధానం చెబుతూ రెండు పార్టీలమధ్య పొత్తు కుదరటం అంటే విరోధంకాదని అన్నారు.

ఈ పొత్తులో సి. పి. ఐ. చేరటానికి అవకాశం గలదా అని వేసిన ప్రశ్నకు వారు సమాధానం చెబుతూ మితవాద కమ్యూనిస్టు పార్టీ అధికార పక్షంలో పొత్తు కుదుర్చుకోవాలన్న ప్రాథమిక విధానం విడనాడనంతవరకు ఆ పార్టీతమతో చేరే ప్రశ్నలేదని వారు తెలియజేశారు.

సి. పి. ఐ. అధికార పార్టీతో పొత్తు కుదుర్చుకునివున్నది కాబట్టి ఆ పార్టీ ప్రత్యామ్నాయవర్గంలో భాగస్వామిగా వుండజాలదని గూడవారు అన్నారు.

శ్రీ రామమూర్తి ప్రసంగిస్తూ, అధికార పక్షంతో సి. పి. ఐ. పొత్తు విషయం తిరుగులేని అంశమని శ్రీ రాజేశ్వరరావు (శ్రీఘోష్ గుప్త స్పష్టం చేసివున్నారని పేర్కొన్నారు.

పార్వర్డ్‌బ్లాక్, రివల్యూషనరీ పార్టీలతో సంప్రతింపులు జరుపుతున్నామనీ, ముస్లిం లీగుతో సంప్రతింపులు జరుపబోమనీ శ్రీ ఫెర్నాండెజు అన్నారు.

—o:o—

హైదరాబాద్ రేసులు: శనివారంనాటి ఎంపికలు

(అశ్వఘోష్)

హైదరాబాద్, సెప్టెంబరు 21. రేపు ఇక్కడ జరిగే గుర్రపు పందాల సెలక్షన్లు.

1. ది కోల్డ్‌వూర్ స్టడ్‌స్టేట్:—
1 ఫ్రెష్ ఎండెస్ 2 ఎవాల్— ఇ—షాప్
2. ది నవాబ్ దవులత్‌ఖాన్ మెమోరియల్ కప్ —
1. రాయల్ ఎకెర్ట్ 2. లిటిల్ ఎక్స్‌ప్రెస్ అప్‌సెట్:— వార్రెట్
3. ది గోగినేని స్టడ్‌స్టేట్:—
1 కెగాట్యులేటాన్స్ 2. రోమన్ ఎంప్రెస్
3. సింక్‌డైమండ్
4. ది అనన్‌జాలం మెమోరియల్ కప్:—
1 పెస్టేషన్ 2 క్లాసిక్ చార్మర్ అప్‌సెట్:— మోసీబెల్
5. ది క్లైవ్ స్టడ్ స్టేట్
1 తజీర్‌డైరర్ 2 అమర్ ఆషా 3 రాక్ ది వరల్డ్
6. నిజాంకోస్టేట్—
1 రోమన్ క్వీన్ 2 థండర్ క్లాప్ 3 ఫెయిర్ గ్లోరీ

జాక్‌పాట్: 2, 3, 4, 5, 6 రేసులు
ట్రిబుల్: 4, 5, 6 రేసులు
ఫస్ట్ తవాలా: 3 వ రేస్
సెకండ్ తవాలా: 5 వ రేస్.

రామనాథపురం జిల్లా గ్రామంలో గుంపుపై పోలీసు కాల్పులు: ఒకరి మృతి; పది మందికి గాయాలు

మధురై, సెప్టెంబరు 21: రామనాథపురం జిల్లాలోని అరుప్పుకోట్టై సమీపంలోని పళంగనాథన్ గ్రామంలో, గ్రామస్థుల గుంపుపై పోలీసులు గతరాత్రి కాల్పులు జరుపగా, ఒక వ్యక్తి మృతిచెందటం 10 మంది గాయ పడటం జరిగింది.

ఇక్కడి పోలీసు ప్రధాన కార్యాలయానికి చేరిన వార్తనుబట్టి జమ్మలను వడిపే వేలగురించి రెండు ప్రయోటేలు బస్సుకంపెనీల అడ్వర్టేటింగ్ సిబ్బంది మధ్య వివాదం చెలరేగిందనీ, పళంగనాథన్ గ్రామస్థులు గతరాత్రి ఆ రెండు కంపెనీలలోను ఒక కంపెనీకి చెందిన కండక్టర్‌ల పక్షం ఎహించి, పోలీసులని చుట్టుముట్టినట్లు తెలుస్తున్నది.

రోడ్డుపై గ్రామస్థులు అడ్డంగా వుంచిన అవరోధాలని తొలగించుటకై పోలీసులు గతరాత్రి పళంగనాథన్ వెళ్ళారట.

పోలీసులు అడ్డంకులు తొలగించుటకు ప్రయత్నిస్తూండగా వారిపై గ్రామస్థులు రాళ్ళు విసరనారంభించారు. వారిని చెల్లాచెదురు చేసేందుకు పోలీసుల కాల్పులు జరిపారు.

శివకాశి, మధురైల నుంచి, సాయుధ పోలీసు దళాలను పంపటం జరిగింది.

రామనాథ్ జిల్లా పోలీసు సూపరింటెండెంటు శ్రీ పెన్నేరా ఆ సంఘటన స్థలానికి వెళ్ళారు.

గ్రామస్థులు గుంపులో సుమారు వెయ్యి మందిదాకా వున్నారనీ, వారి వద్ద మారణాయుధాలు వున్నవనీ తెలియ జేయబడింది. పోలీసు బృందంపైకి గుంపుదాడి చేయగా, డిప్టీ సూపరింటెండెంటు శ్రీ కాబుర్ 7 గురు పోలీసు కాన్‌స్టేబుల్స్ గాయపడినట్లుకూడ మద్రాసులో రాష్ట్ర పోలీసు ప్రధాన కార్యాలయం వారి పత్రికా ప్రకటనలో తెలుస్తున్నది. గుంపు పక్ష—ఇన్‌స్పెక్టరు ఒకరిని లాగుకొని పోయి చాలా చితకకొట్టారనీ, అయనకు స్మృతిత్రప్పిందనీ, యీ మధ్యాహ్నం దాకా తెలియ రాలేదనీ, మద్రాసులోని రాష్ట్ర పోలీసు ప్రధాన కార్యాలయం పత్రికా ప్రకటనలో తెలియ చేసింది.

భుట్టో పసంగం న్యూఢిల్లీ, సిమ్లా ఒప్పందాలకు విరుద్ధం: స్వరన్‌సింగ్ వ్యాఖ్య

ఐక్యరాజ్యసమితి, సెప్టెంబరు 21: భారత ఉపఖండానికి సంబంధించిన సమస్యలపై పాకిస్తాన్ ప్రధానమంత్రి శ్రీ జుల్ఫికర్ అలీ భుట్టో చేసిన ప్రసంగం "మొరటుగా ఉన్నదని సమితి సర్వప్రతినిధి సభ ప్రస్తుత సమావేశంలో భారత ప్రతినిధి వర్గానికి నాయకత్వం వహిస్తున్న విదేశ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీ స్వరన్‌సింగ్ వ్యాఖ్యానించారు.

శ్రీ భుట్టో ప్రసంగం న్యూఢిల్లీ, సిమ్లా ఒప్పందాలకు అనుగుణంగా లేదని కూడా శ్రీ సింగ్ విదేశీయ భారతీయ పత్రికా విలేకరులతో వ్యాఖ్యానించారు. శ్రీ భుట్టో సమితి సర్వ ప్రతినిధి సభ సమావేశంలో నేడు చేసిన ఈ ప్రసంగం ఎలా వున్నప్పటికీ ఢిల్లీ ఒప్పందానికి పాకిస్తాన్ కట్టుబడి ఉండగలదని తాము భావిస్తున్నామనీ, మరికొన్ని రెండు రాజ్యాల ప్రయోజనాల సంగతి ఎలా ఉంటే, సిమ్లా ఒప్పందాన్ని అనుసరించడం పాకిస్తాన్‌కే ప్రయోజనకరమని శ్రీ స్వరన్‌సింగ్ అన్నారు.

శ్రీ భుట్టో తమ ప్రసంగంలో జమ్మూ కాశ్మీర్ విషయం ప్రస్తావించి సిమ్లా ఒప్పందాన్ని ఉల్లంఘించదలచినని, ఈ విషయమై స్పష్టత చర్చలు జరపాలని సిమ్లా ఒప్పందం సూచించిందనీ, కూడా ఆయన అన్నారు.

శ్రీ భుట్టో ప్రసంగం పెక్కు దేశాల దివ్యత్వ ప్రతినిధులకు ఆశ్చర్యం కలిగించింది. ఆయన ఆకస్మికగానూ— రాజీ దోరణిలో, ఉద్రిక్తత సడలింపునకు వ్యతిరేకమయినదిగానూ తోచింది.

1971 నాటి భారత—పాకిస్తాన్ సాయుధ సంఘర్షణకు సంబంధించిన "తిరుగులేని వాస్తవ విషయాలను తారుమారుచేయడానికి పాకిస్తాన్ ప్రధానమంత్రి ప్రయత్నించారనీ— పాకిస్తానీ సైనిక పాలకులుఅనుసరించిన తప్పుడు విధానం లవల్లనే అది విచ్ఛిన్న వైపుదిరిగి, బయటవారు జోక్యం చేసుకొనడం వల్ల కాదనీ శ్రీ స్వరన్‌సింగ్ అన్నారు.

జమ్ము, కాశ్మీర్‌ను గూర్చి శ్రీ భుట్టో చేసిన ప్రకటనను ప్రస్తావించి, ఈ సమస్యను రిపక్ష చర్చల ద్వారా పరిష్కరించుకొనడానికి సిమ్లాలో రెండు పక్షాలవారు అంగీకరించినందున దీనిని ప్రస్తావించడంలో అర్థం లేదని శ్రీ స్వరన్‌సింగ్ అన్నారు.

యానాం నిమ్నజాతుల సంక్షేమ సంఘం

కాకినాడ, సెప్టెంబరు 21: యానాం నిమ్నజాతులసంక్షేమ సంఘం సర్వసాధ్య సమావేశం శ్రీ విశ్లెక్ష్మణమూర్తి అధ్యక్షతనుజరిగింది. నూతన సంవత్సరమునకు ఈ క్రింది కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

శ్రీ పొనుగుమట్ల విజ్ఞమూర్తి అధ్యక్షులు, శ్రీ లొక్కంవెంకటరెడ్డిఉపాధ్యక్షులు శ్రీ పైదిలీలయ్య కార్యదర్శి, శ్రీ బడుగుసత్యనారాయణ ఉపకార్యదర్శి, శ్రీ పువ్వల వీరభద్రరావు కోశాధికారిగా ఎన్నికయ్యారు.

ఏలూరులో ఎన్. జి. ఓల ధారణ

ఏలూరు, సెప్టెంబరు 21: రాష్ట్ర సంఘాల పిలుపును పురస్కరించుకొని ఎన్ జి. ఓ లు, నార్మల్ తరగతి ఉద్యోగులు నిన్నటికడ్డట కలెక్టర్ కార్యాలయం ముందు ధారణ జరిపారు. (స్వ.వి)

పంత్‌కు ఆంధ్ర ఎం. పిల విజ్ఞప్తి

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 21: ఆంధ్ర, తెలంగాణా ప్రతినిధులతో విడివిడిగా చర్చలు జరుపడం అవసరమని భావించబడినందున, శ్రీ పంత్‌తో ఆంధ్ర, తెలంగాణా కాంగ్రెసు ఎం. పి.ల సంయుక్త సమావేశం నిన్న జరుగలేదు. ఈ చర్చలు నేటి సాయంత్రం జరుగుతాయి.

రాజీ పథకాన్ని ఆమోదించవలసిందని కోరుతూ ఆంధ్ర ప్రాంతం ప్రజలకు కేంద్రం విజ్ఞప్తి చేయాలని ఆంధ్ర ఎం పీలు కోరారు. ఈ విజ్ఞప్తి ఫలితంగా గత ఏడాది లోను, ఈ ఏడాదిలోను జరిగిన విచారకర సంఘటనలవల్ల గాయపడిన ప్రజల మనస్సులు కుతుబడేలవకాశంకలదనిఎంపీలు చెప్పారు.

ముల్కీ నిబంధనలకు, ప్రాంతీయ సంఘానికి బదులుగా ఈ పథకాన్ని ముందుపెట్టడానికి తాము వ్యతిరేకమని తెలంగాణా ఎం. పీలు శ్రీ పంత్‌తో చెప్పారు. ఈ పథకంలోని బాగోగుల పరిశీలనకు దీన్ని ప్రజలముందు పెట్టాలని వారు కోరారు.

ఆంధ్రప్రదేశ్ సమస్య పరిష్కారం విషయంలో ఇంతవరకు జరిగిన పురోగతిని కేంద్ర మంత్రి వర్గంలోని రాజకీయ వ్యవహారాల సంఘం నేటి ఉదయం పరిశీలిస్తుంది. కేంద్ర మంత్రివర్గం నేటి మధ్యాహ్నం సమావేశమవుతుంది.

కలివేరు గ్రామంలో పురాతనశివలింగంలభ్యం

భద్రాచలం, సెప్టెంబరు 21: భద్రాచలం డివిజన్‌లోని నాగూర్ తాలూకాలోని కలివేరు గ్రామంలో పురాతన శివలింగం ఒకటి సెప్టెంబర్ 3 వ తేదీన ఒక పుట్టమండి బయట పడింది.

ప్రజలుతండోపతండాలుగావెళ్ళి శివలింగాన్ని పూజిస్తున్నారు.

సాంఘిక న్యాయం జరిగితేనే ఆర్థిక పురోగతికి సార్థకత

—ప్రధాని వివరణ

మద్రాసు సెప్టెంబర్ 21: సాంఘిక న్యాయం జరిగినప్పుడే ఆర్థిక పురోగతి వాస్తవం అవుతుందని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి నిన్నటికడ్డట కాంగ్రెసు కార్యకర్తల సభలో ప్రసంగిస్తూ చెప్పారు.

ఈ లక్ష్య సాధనకు ప్రభుత్వం అనేక చర్యలు తీసుకున్నదని, ఇవి మంచి ఫలితాలనే ఇస్తున్నవని, అయితే ఆశించినంత గొప్పగా ఇవి లభించలేదని ఆమె అన్నారు.

మార్పు జరిగేందుకు చాలా మంది భయపడుతున్నారని మనుషులిచ్చిన మార్పులు తీసుకురావడానికి కాంగ్రెసు కృత నిశ్చయంతో వున్నదని కాని స్వార్థపరులు ఇందుకు భయపడుతున్నారని ప్రధాని అన్నారు.

స్వార్థపర వర్గాలు ఏకమై ప్రజలను పెడత్రోవ పట్టించి పేద ప్రజలను రెచ్చగొడుతున్నారని, ఆహార ధాన్యాల కొరత వున్న ప్రస్తుత పరిస్థితిలో ధాన్యాలు ఇవ్వవద్దని రైతులను రెచ్చగొట్టవద్దని చెప్పే ఏ పార్టీ అయినా జాతీయ ప్రయోజనాల కోసం పని చేస్తున్నదని ఎలా చెప్పుకోగలదని ఆమె ప్రశ్నించారు.

దేశంలో కాంగ్రెసు ఒక్కటే అఖిలభారత పార్టీ అని ప్రజల పురోగతికి ఈ పార్టీయే నిర్మాణాత్మక కార్యక్రమాన్ని సూచించినదని ఆమె పేర్కొన్నారు.

పాకిస్తాన్‌కు దీర్ఘకాలిక సహాయం

నిక్సన్, భుట్టో చర్చ

వాషింగ్టన్, సెప్టెంబరు 21: పాకిస్తాన్ భవిష్యత్తులో చేయదగు సహాయం పై దీర్ఘకాలిక పథకం గురించి అమెరికా అధ్యక్షుడు నిక్సన్, పాక్ ప్రధాని భుట్టోలు చర్చించినట్లు నిన్నటికడ్డట విడుదలైన సంయుక్త ప్రకటనలో పేర్కొనబడింది. వివరాలు వెల్లడి కాలేదు.

పాకిస్తాన్ స్వాతంత్ర్యానికి, ప్రాదేశిక సమగ్రతకు అమెరికా గట్టి మద్దతు ఇస్తుందని నిక్సన్ భుట్టోకు హామీ యిచ్చారు.

భారత ఉపఖండంలోనిదేశాలకు ఆయుధాలు సరఫరా చేయరాదన్న తమ విధానంలో మార్పు లేదని వైట్‌హౌస్ మౌన్న స్పష్టం చేసింది.

—o:o—

గోధుమ- మద్దతు ధరల పకటన

న్యూఢిల్లీ, సెప్టెంబరు 21: రానున్న రాబి సంట కాలానికి భారత ప్రభుత్వం నిన్న గోధుమల మద్దతు ధరలను ప్రకటించింది.

దేశవాళీ ఎర్ర గోధుమలకు ఈ మద్దతు ధర క్వింటాల్‌కు 80 రూపాయలుగాను, మెక్సికన్ రకం గోధుమలకు క్వింటాల్‌కు 85 రూపాయలుగాను వుంటుందని కేంద్ర వ్యవసాయ మంత్రి శ్రీ ఫక్రుద్దీన్‌అలీఅహ్మద్ నిన్న విలేకరులకు తెలియజేశారు. మేలురకం గోధుమలకు మద్దతు ధరను ప్రకటించలేదు.

—o:o—

ఈమని శంకరశాస్త్రికి, రఘురామయ్యకు సంగీత నాటక అకాడెమీ అవార్డులు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 21: 1973 సంవత్సరానికి సంగీత నాటక అకాడెమి బహుమతులను ఇవ్వడానికిగాను సంగీతం, నృత్యం, నాటకరంగాలకు చెందిన 12 మంది ప్రముఖ కళాకారులను ఎన్నిక చేశారు. ప్రముఖవైణికుడు శ్రీ ఈమని శంకరశాస్త్రి, ప్రముఖ తెలుగు రంగస్థల నటుడు శ్రీ కె రఘురామయ్య ఈ 12 మందిలో వున్నారు.

కటకుంట గ్రామంలో హరిజనుని హత్య

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబరు 21: కటకుంట గ్రామానికి చెందిన అబ్బా నరసయ్య, దారాగంగారాం అనే హరిజనులు 1973 సెప్టెంబర్ 18 వ తేదీన హైదరాబాద్‌నుండి సాయంత్రం 6 గంటలకు తిరిగి వస్తుండగా గడ్డం సంజీవయ్య అనేవ్యక్తి వలలో 17 మంది కాపులు ఒక హరిజనుడిలో కలిసి పోచంపాడు డబుల్‌లైన్‌పద్ద దారికాసి కర్రలు, రాళ్లతో కొట్టారు. అబ్బా నరసయ్య అక్కడికక్కడే మరణించాడు. దారా గంగారాం గాయాలతో తప్పించుకున్నాడు.

పోరంబోకు భూమి విషయంలో గత సంవత్సరంనుండివున్న తగాదాలే యీ సంఘటనకు కారణంగా భావిస్తున్నారు.

కొరట్ల పోలీసు సబ్‌ఇన్‌స్పెక్టరు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నారు. జగత్యాల్ డిప్యూటీ పోలీసు సూపరింటెండెంట్ వెళ్లి పర్యవేక్షణ జరుపుతున్నారు.

—o:o—

వెండి, బంగారం ధరలు

బొంబాయి మార్కెట్

వెండి రెడీ	రు. 690—00
బంగారం	రు. 357—00

కలకత్తా మార్కెట్

వెండి రెడీ	రు. 678—00

హైదరాబాద్ మార్కెట్

వెండి 1 కిలో	రు. 665—00
„ 10 గ్రా	రు. 6—80

పాక్ యుద్ధ ఖైదీల తరలింపులో జాప్యం: భారత్‌కు పాక్ ఫిర్యాదు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 21: పాకిస్తానీయుల, బెంగాలీల తరలింపు కార్యక్రమం నిన్న రెండవ రోజున కొనసాగింది. కాని భారత్‌లో వున్న పాక్ యుద్ధ ఖైదీల తరలింపులో జాప్యం జరుగుతున్నదని పాక్ విదేశాంగశాఖ ప్రతినిధి ఒకరు ఫిర్యాదు చేశారు. ఈ విషయమై భారత ప్రభుత్వానికి తమ అసంతృప్తి తెలియపరచామని ఆయన చెప్పినట్లు పాక్ రేడియో ప్రకటించింది.

గత ఆగస్టు 28 న ఢిల్లీలో జరిగిన ఒప్పందం ప్రకారం పాకిస్తానీ, బెంగాలీ పౌరులతోపాటు, భారత్‌లోని పాక్ యుద్ధఖైదీల తరలింపు కూడా ఏకకాలంలో జరుగవలసి వున్నదని పాక్ విదేశాంగశాఖ ప్రతినిధి అన్నారు.

బంగ్లాదేశ్‌తో సంప్రతించి ఈ నెల 28, 29 తేదీలలో 1680 మంది పాక్ యుద్ధ ఖైదీలను, పౌర నిర్బంధితులను పాకిస్తాన్‌కు తరలిస్తామని భారత విదేశాంగశాఖ శాఖ గత మంగళవారం నాడు ప్రకటించింది.

బెంగాలీల తరలింపు

